## మంత్రి సుభాష్ ను అభినందించిన నందేపు బాలాజీ.

**అమలాపురం, పెన్ పవర్, రిపోర్టర్, జూలై 7:** ఎన్డీఏ కూటమి (తెలుగుదేశం బిజెపి జనసేన) టిడిపి పార్టీ అభ్యర్థిగా రామచంద్రపురం నుంచి పోటీ చేసి అత్యధిక మెజార్టీతో రామచంద్రాపురం శాసనసభ్యులుగా గెలుపొంది అనతి కాలంలోనే అంబేద్కర్ కోనసీమ జిల్లా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి జిల్లాలోని ప్రజలతో మమేకమవుతున్న కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మెట్రో కేమ్ అధినేత నందేపు బాలాజీ మంత్రిని కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, గంధం పల్లమ రాజు, మద్దాల రాజా ,పాల్గొన్నారు



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ఉచిత ఇసుక అమలకు అధికారులు కృషి చేయాలి.






**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జులై 7:**ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు అధికారులు కృషి చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం అమలాపురం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్సీ) సమావేశం జరిగింది. జిల్లాలోని వివిధ ఇసుక స్టాక్ పాయింట్లలో నిల్వలు, ఉచిత విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 8వ తేదీ సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం రావులపాలెం కొత్తపేట ఆలమూరు కపిలేశ్వరపురం మండలాలలో 7 ఇసుక నిల్వ కేంద్రాలు ఉన్నాయని ... ఆయా కేంద్రాల సంబంధించి ఎంత ఇసుక అందుబాటు లో ఉందో ఆదివారం లోపు అధికారులు తిరిగి అంచనా వేయాలన్నారు . ఈ ఏడు స్టాక్ పాయింట్లను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని స్టాక్ పాయింట్లకు ఇన్చార్జిలను నియమించడం జరుగుతుందన్నారు. నిల్వ కేంద్రాల వద్ద రెవిన్యూ మరియు పోలీస్ సిబ్బంది ఉంటారన్నారు .ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక సరఫరా చేయడం జరుగుతుందన్నారు . ఆయా ఇసుక నిల్వ కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణ లో ఉంటాయి . మండల తహసీల్దారు నిల్వ కేంద్రం ఇంచార్జి గా వ్యవహరిస్తారనారు . ఏ ఏ స్టాక్ పాయింట్లు ఇసుక ఎంత క్వాంటిటీలో నిల్వ ఉందో గనుల మరియు భూగర్భ శాఖ వెబ్సైట్లో సమాచారం ఉంటుందన్నారు .. భవన నిర్మాణాలకు ఇసుక కావలసినవారు సొంతగా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు . మొదట వచ్చిన వారికి మొదటగా ఇసుకను కేటాయిస్తారు. ఇసుక తవ్వకం, లోడింగ్, రవాణా ఖర్చు, సీనరేజ్ ఫీజ మాత్రమే నామమాత్రంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తామన్నారు . ఈ చార్జీలు ఎంత మొత్తం లో వసూలు చేస్తారో ఆదివారానికి నిర్ణయించడం జరుగుతుందన్నారు . ఈ మొత్తం నేరుగా జిల్లా, మండల పరిషత్లు, పంచాయతీలకు వెళ్తుందన్నారు. ఈ మొత్తాన్ని రీచ్ ప్రాంత రహదారులు, ర్యాంపులు తదితరాల అభివృద్ధికి వినియోగిస్తామన్నారు. ఇసుక నిల్వ కేంద్రాల వద్ద నామమాత్రపు రుసుం వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఇసుకను తరలించే వాహనాలకు స్టాక్ పాయింట్ల వద్దనే మాన్యువల్ పర్మిట్లు జారీ చేయడం జరుగుతుందన్నారు . ఒక రోజుకి ఒక వ్యక్తికి 20 మెట్రిక్ టన్నుల ఇసుకను మాత్రమే ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. జిల్లా లో పెద్ద మొత్తం లో అక్రమంగా ఎక్కడైనా ఇసుక నిల్వ చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . పెద్ద మొత్తం లో ఇసుక ని సేకరించి తిరిగి అమ్మకూడదు అన్నారు.ఇతర రాష్ట్రాలకు ఇసుక ని తరలించడం నిషిద్ధం అని ఇసుకను భవన నిర్మాణాలకు మాత్రమే ఉపయోగించాలన్నారు .

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్, జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, జిల్లా రెవిన్యూ అధికారి యం వెంకటేశ్వర్లు ,అడిషనల్ యస్ పి ఖాదర్ భాష , రామచంద్రాపురం కొత్తపేట ఆర్డీవోలు ఎస్ సుధా సాగర్ , జీవివి సత్యనారాయణ, మైన్స్ రాయల్టీ ఇన్స్పెక్టర్ వి సుజాత , ఇతర జిల్లా ఇసుక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇసుక అమ్మకాలు

### మెట్రిక్ టన్నుకు 300 రూపాయలు

### గిరిజన సంఘాల ద్వారా పారదర్శకంగా అమ్మకాలు

### జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



**గంగవరం/ పాడేరు, పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్, జూలై 07:** జిల్లాలో ఈనెల 8వ తారీకు సోమవారం నుండి ఇసుక అమ్మకాలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలు, మైన్స్ అండ్ జియాలజీ కమిషనర్ సూచనల మేరకు జిల్లాస్థాయి కమిటీలో చర్చించి అందరికీ అందుబాటులో ఉండే విధంగా ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా గిరిజన సంఘాల ద్వారా ఇసుక అమ్మకానికి నిర్ణయించినట్లు తెలిపారు. ఎటపాక మండలంలో గుండాల-1 డిపోలో 87,800 మెట్రిక్ టన్నులు, గుండాల-2 డిపోలో 79,026 మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం 1,66,826 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని వివరించారు. అవసరమైన ప్రజలు ఈ ఇసుకను మెట్రిక్ టన్నుకు 300 రూపాయలు చొప్పున చెల్లించి పొందవచ్చు అన్నారు. ఇసుక కొనుగోలు చేసిన వినియోగదారులు వారి స్వంత ఖర్చులతో తరలించుకోవచ్చని, అయితే రవాణా ఛార్జీలు మెట్రిక్ టన్నుకు కిలోమీటర్ కు ఐదు రూపాయల ధర నిర్ణయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

## పిహెచ్ సీ పరిసరాలు ఇలావుంటే స్టాప్ డయేరియా ఎలా?.





**పెన్ పవర్ బ్యూరో,**మండల కేంద్రమైన రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలలో విపరీతంగా చెత్త పేరుకుపోయి దుర్వాసనలు వస్తున్నాయి. గ్రామంలోని ఇతర వీధుల నుంచి వ్యర్థ పదార్థాలు ,చెత్త తీసుకువచ్చి పి హెచ్ సి ప్రహరీ గోడ చెంత వేయడంతో చెత్త కుప్పల మధ్య పి హెచ్ సి ఉన్నట్లుగా ఉంది. పీహెచ్సీ పరిసరాల పట్ల అటు పంచాయతీ కానీ ఇటు వైద్యానికి శాఖ అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. జూలై 1 నుంచి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్టాప్ డయేరియా అంటూ ఒక కార్యక్రమాన్ని ప్రారంభించారు గ్రామాలలో మంచినీటి ట్యాంకులు శుభ్రపరిచి డ్రైనేజీలను కూడా శుభ్రపరిచి డయేరియా వ్యాపించకుండా చూడాలని అధికారులు సూచిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలలో మొక్కుబడిగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు డ్రైనేజీలు శుభ్రం చేయకుండా ముగ్గ బ్లీచింగ్ చల్లుకుంటూ పోతున్నారని ఆరోపిస్తున్నారు . మేజర్ పంచాయతీలయిన రంగంపేట, వడిసి లేరు గ్రామపంచాయతీ, జె ఏ బి సి పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శిగా ఉండడంతో ఈ గ్రామాలలో పారిశుధ్యం పడకేసింది. వడిసలేరు గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది మురికి నీటిలో నడుచుకుంటూ వైద్య సేవలు అందిస్తున్నారు. ఇటీవల ఈలకొలను శివారు అచ్యుతాపురం గ్రామంలో డయేరియా వ్యాప్తి చెంది పలువురు రోగ పీడితులయ్యారు. వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు కానీ ,పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కానీ పారిశుధ్యం పై దృష్టి పెట్టి సరైన చర్యలు తీసుకుంటే తప్ప ఈ వ్యాధులను అరికట్టలేమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ఇంచార్జి ఎంపీడీవో ప్రతిరోజు పంచాయతీలను సందర్శించి పారిశుధ్యం పై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## క్రీడాకారులకు సౌకర్యాలు కల్పిస్తాం -ఎంఎల్ఏ బొలిశెట్టి




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 7:** క్రీడాకారులకు రానున్న కాలంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. క్రీడాకారులను ప్రోత్స హించేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆదివారం టెన్నిస్ బాల్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ను ఆయన ప్రారంభిం చారు. తాడేపల్లిగూడెం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు వెళ్లేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో తుమరాడ చిన్న, సలాం, కరీం, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో లబ్ధిదారులను రుణగ్రస్తులను చేసింది జగనే: మంత్రి నిర్మల

- రాష్ట్రంలో టిడ్కో ఇళ్ళను రూ. 6 వేల కోట్లకు తాకట్టు
- ఇళ్లను పూర్తిచేసే అప్పగించకుండా కక్ష సాధింపు



**పోడూరు పెన్ పవర్ జూలై -07:** టిడ్కో లబ్ధిదారులను రుణగ్రస్తులను చేసింది జగనేనని పాలకొల్లు ఎమ్మెల్యే రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాలకొల్లులో టిడ్కో గృహాల సముదాయ కాలనీలో ఆదివారం ఆయన మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, టిడిపి శ్రేణులతో కలిసి శ్రమదానం చేశారు. కాలనీలో ప్రజలు సంచరించేందుకు వీలు లేకుండా అడవిలా పెరిగిన పెద్దపాటి పిచ్చి వృక్షాలను, మట్టి గుట్టలను తొలగించారు. మంత్రి రామానాయుడు స్వయంగా పార, గునపం పట్టి పనులను శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెదేపా ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేసి టిడ్కో ఇళ్లను సిద్ధం చేస్తే తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పనులు చేపట్టకుండా ఇళ్లను అప్పగించకుండా లబ్ధిదారులను కక్ష సాధింపు చేపట్టిందన్నారు. అందుకే లబ్ధిదారులు తెదేపాపై అపార అభిమానం.. వైకాపాపై తీవ్ర ఆగ్రహం చూపి పాలకొల్లులో తెదేపాకు అఖండ మెజారిటీని అందించారన్నారు. పేద మహిళలు పాలకొల్లు పట్టణంలో అద్దెలు చెల్లించలేక

-4 లో

## జిల్లాలో 6 ఇసుక స్టాక్ పాయింట్లు.





-4 లో


# అమ్మో... 'సినిమా' కా....

## జగ్గంపేటలో ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ సినిమా టిక్కెట్లు ఒకే రేటుకు అమ్మకం
## పట్టించుకోని అధికార యంత్రాంగం






**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 7:** సినిమా అంటే ప్రతీ ఒక్కరికి ఒక వినోదం. సాధారణ ప్రేక్షకులు వారాంతం కష్టపడి ఎన్నో చికాకులు, అలసటతో ఉండి వారంలో ఒకరోజు ఏదొాక మంచి చిత్రాన్ని చూస్తూ అన్ని టెన్షన్లు మరిచిపోతుంటారు. ఎప్పుడెప్పుడు కొత్త సినిమా విడుదలవుతుందా అని వేచి చూసేవాళ్లు చాలా మంది ఉన్నారు. వివిధ హీరోల ఫ్యాన్స్ అయితే తమ హీరో సినిమా కోసం వేచి చూసి సినిమా విడుదల య్యాక ఎంతో సందడి, ఆర్భాటాలు చేస్తుంటారు. ఫ్యాన్స్ షోల కోసం అధిక మొత్తంలో టిక్కెట్లు కొని తెల్ల వారుజామున షోలు చూసి ఆనందపడుతుంటారు. చాలా వరకు ఫ్యామిలీ మొత్తం ఎక్కడికైనా వెళ్లాలంటే మొదట గుర్తొచ్చేది సినిమానే. ఫ్రెండ్స్, ప్రేమికులు, ఫ్యామిలీ ఇలా ఎవరైనా సరే ప్రశాంతంగా రెండున్నర గంటలు పాటు గడిపేది ఒక్క సినిమా థియేటర్లోనే. అందులోను ఇప్పుడు మారుమూల థియేటర్లలో కూడా ఏసీ సదుపాయం రావడంతో ఎండాకాలంలో ఎండ వేడిమి నుంచి తప్పించుకునేందుకు దూర ప్రాంత ప్రయాణీకులు సైతం సినిమా థియేటర్లను ఆశ్రయిస్తున్నారు.

సినిమా అంటే అందరికీ ఇష్టమే. సినిమాను ఇష్టపడని వారంటూ ఉండరు. సినిమా ఒక కాలక్షేపం. అలాంటి సినిమాకు ఇప్పుడు ఫ్యామిలీతో వెళ్లాలంటే సాధారణ, మధ్య తరగతి ప్రజలు భయపడుతున్నారు. సినిమా విడుదల నాటి నుంచి కొన్ని రోజులు పాటు టిక్కెట్ ధరలను పెంచుకోవడానికి అవకాశం ఇవ్వడంతో ఇదే అదునుగా కొన్ని థియేటర్ల యాజమాన్యం ప్రభుత్వం నిర్దేశించిన ధరలు కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ప్రేక్షకులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఒక్కో టిక్కెట్ ధర రూ.200 ఉండడం అదనంగా త్రీడీ కళ్లజోడుకు మరో రూ.30 అద్దెతో కలిపి మొత్తం ఒక్కో టిక్కెట్కు రూ.230 తీసుకుంటున్నారు. అయితే ఫ్యామిలీలో ఐదుగురు సినిమాకు వెళ్లాలంటే రూ.1150 టిక్కెట్లకు, బైక్ పార్కింగ్, తిను బండారాలతో కలిపి సుమారు రూ.1500 వరకు ఖర్చవుతుందని ప్రేక్షకులు తెలుపుతున్నారు.

### ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ టిక్కెట్లు ఒకే ధరకు అమ్మకం

సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫస్ట్ క్లాస్ కు ఎక్కువ ధర, సెకండ్ క్లాస్ కు తక్కువ ధరగా టిక్కెట్లు అమ్మకం చేపట్టాలి. ప్రతీ పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల వినోదం కోసం ప్రభుత్వం థియేటర్లకు నిబంధనలు విధించింది. అయితే పలు థియేటర్ యాజమాన్యాలు ఇవేమీ పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ టిక్కెట్లను ఒకే ధరకు అమ్ముకుంటున్నారు. కాకినాడ, రాజమం డ్రి వంటి కార్పొరేషన్ నగరాల్లో ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ కు వేర్వేరు ధరలతో టిక్కెట్లు అమ్మకాలు చేపడుతుంటే మిగతా చోట్ల రెండు క్లాస్ల టిక్కెట్ల ధరలు ఒకేలా అమ్ముతున్నారు. సెకండ్ క్లాస్ టిక్కెట్ ఇవ్వమంటే ఏద్దైనా ఒకటే రేటు కొంటే కొను లేకుంటే మానేయమని థియేటర్ యాజమాన్యాలు ఖరాఖండీగా చెపుతు న్నాయని ప్రేక్షకులు తెలిపారు. దీనిపై ప్రభుత్వాధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరించడంపై సినీ ప్రేక్షకులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

తాజాగా విడుదలై విజయం సాధించిన కల్కి సినిమా టిక్కెట్ ధర పెంపు ఎన్ని రోజులు వరకు ఉందో సరైన స్పష్టత లేదని ప్రేక్షకులు వాపోతున్నారు. థియేటర్ల వద్ద దీనిపై కనీస సమాచార బోర్డులేదని యాజమాన్యాన్ని అడిగితే 14 రోజుల వరకు అనుమతి ఉన్నట్లు చెపుతున్నారన్నారు. సాధారణంగా పంచాయతీలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్ నగరాల్లో టిక్కెట్ల రేట్ల మధ్య వ్యత్యాసం ఉంటుంది. పంచాయతీ అయితే ఫస్ట్ క్లాస్ టిక్కెట్ ధర రూ.95, సెకండ్ క్లాస్ రూ.50, మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఫస్ట్ క్లాస్ రూ.112, సెకండ్ క్లాస్ రూ.70కు టిక్కెట్లు అమ్మాల్సి ఉంది. కొత్తగా భారీ బడ్జెట్ సినిమా కల్కి సినిమా సింగిల్ స్క్రీన్ టిక్కెట్ ధరకు రూ.75, మల్టిప్లెక్స్ స్క్రీన్ రూ.125 అదనంగా పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతిచ్చింది.

### జగ్గంపేటలో పరిస్థితి

అయితే జగ్గంపేట పంచాయతీ పరిధిలో గీత యాజమాన్యానికి సంబంధించిన రాజవేణి సినిమా థియేటర్ లో కల్కి సినిమా ఆడుతుంది. ఫస్ట్ క్లాస్ టిక్కెట్ సాధారణ ధర రూ.95, అదనపు ధర రూ.75 కలిపి రూ.170 తీసుకోవలసి ఉండగా రూ.200 వసూలు చేస్తున్నారు. సెకండ్ క్లాస్ టిక్కెట్లు కూడా అదే ధరకు అమ్మకాలు చేపడుతున్నారు. సెకండ్ క్లాస్ టిక్కెట్లు సాధారణం, పెంపు కలిపి రూ.125కి అమ్మాల్సి ఉండగా అది కూడా రూ.200కు అమ్మడంతో ప్రేక్షకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆన్లైన్ టిక్కెట్ ఫ్లాట్ ఫామ్ అయిన బుక్ మై షో లో సైతం ఫస్ట్, సెకండ్ క్లాస్ ధరలు ఒకటే చూపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి బహిరంగంగానే రెండు క్లాస్ల టిక్కెట్లను ఒకటే ధరకు అమ్ముతున్న అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని ప్రేక్షకులు తీవ్రంగా మండిపడుతున్నారు. రెండు క్లాస్ల టిక్కెట్లు ఒకటే ధరకు అమ్ముతూ థియేటర్ యాజమాన్యాలు పబ్బం గడుపుకుంటూ పేక్షకుడి జేబులను ఖాళీ చేస్తున్నాయని విమర్శిస్తున్నారు. టిక్కెట్ ధరలు పెంపు, ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ టిక్కెట్లు ఒకే ధరకు అమ్మడంతో సగటు ప్రేక్షకుడు సినిమాకు దూరమై పైరసీలో సినిమా చూసేందుకు ఇష్టపడుతున్నాడనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. దీనిపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సగటు ప్రేక్షకుడికి న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, సినీ ప్రేక్షకులు కోరుతున్నారు.

# త్రాగునీటి బోరు మరమ్మత్తులు దగ్గరుండి చేయించిన జనసేన మండల కమిటీ



**చింతూరు, పెన్ పవర్, జూలై 7:**ముకునూరు సచివాలయం పెద్ద సీతనపల్లి పంచాయతీ బొడ్రాయిగూడెం గ్రామ ప్రజలు బోరు బాగోలేక సంవత్సరం నుంచి మంచినీరు రాక ఇబ్బందులు పడుతున్నాము అని జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల రవి ద్రుష్టి కీ తీసుకు రావడం తో వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సరవేగముతో బోరు మారమ్మతులు చేయించి ఆ గ్రామానికి ఉన్న మంచినీటి సమస్య తీర్చారు. బోరు మారమ్మతులు చేయించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కారం దుర్గారావు, మాజీ ఉపసర్పంచ్ పొడియం కృష్ణయ్య, గ్రామస్తులు మీడియం ఆదినారాయణ, సున్నం రాఘవయ్య, పోదయ్య, దూలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి

సత్య కుమార్ అనపర్తి రాక....



**అనపర్తి,పెన్ పవర్,జూలై 7.**అనపర్తిలో రేపు 30 పడకల నుండి 100 పడకలకు అప్గ్రేడ్ చేయబోయే ఆసుపత్రికి అదనపు గదుల సముదాయానికి వైద్య, ఆరోగ్య, కుటుంబ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మంత్రి పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి వైద్యులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 100 పడకల ఆసుపత్రికి అవసరమైన వైద్య సిబ్బంది, వైద్య పరికరాలు, ఆస్పత్రి అభివృద్ధికి సంబంధించి మంత్రి దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందని చెప్పారు.

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ప్రభుత్వ కార్యక్రమం కావున అధిక సంఖ్యలో ఎన్డీఏ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని నల్లమిల్లి విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో 6 ఇసుక స్టాక్ పాయింట్లు.

- 3 పేజి తరువాయి

**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 7:** ఈనెల 8వ తేదీ సోమవారం నుండి జిల్లా వ్యా ప్తంగా 6 ఇసుక స్టాక్ పాయింట్లు నుండి ఉచిత ఇసుక విధానం- 2024 ను అమలు చేయడానికి కార్యాచరణ సిద్ధం అయిందని జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఉచిత ఇసుక విధానాన్ని తొలుత స్టాక్ పాయింట్లలో ఉన్న ఇసుక నిల్వలను నిర్దేశత ధరకు విక్రయిస్తూ ప్రభుత్వానికి ఆదాయం లేకుండా. తవ్వకాల ఖర్చు, సీనరేజ్ జిఎస్టి మాత్రమే నామమాత్రంగా రూ 245 వసూలు చేయాలన్నారు. అక్రమ తవ్వకాలు, రవాణా జరగ కుండా నిఘా ఉంచాలని ఆయన స్పష్టం చేశారు వాగులు, వంకల్లో ఎడ్ల బండిలో తవ్వితెచ్చు కునేం దుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు ఈ నెల 8వ తేదీ సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానం అమల్లోకి రానుందన్నారు తొలుత జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఉన్న ఇసుక డంప్ నుంచి ఇసుకను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు.. ప్రభుత్వం ఎటువంటి రాబడి తీసుకోకుండా నిర్వహణ ఖర్చులు, సీనరేజ్ మాత్రమే వసూ లుచేసి ప్రజలకు అందజేయ నుం దన్నారు జిల్లా కలెక్టర్ జిల్లాస్థాయి ఇసుక కమిటీ అధ్యక్షులు సూచనల మేరకు పర్యవేక్షణ వ్యవస్థ పని చేస్తుందని తెలిపారు నదుల్లో ఇసుక అక్రమ తవ్వకాలు చేయకుండా విజిలెన్స్ అండ్ ఎన్ఫో ట్స్మెంట్ ద్వారా నిఘా ఉంటుందన్నారు. నిల్వ కేంద్రం నుంచి తరలించే ఇసుకకు వేబిల్లులు జారీచేస్తార న్నారు. నిర్వహణ ఖర్చులతో పాటుగా 18% జీఎస్టీ కలిపి జిల్లాలో స్టాప్ యార్డ్ ల నుండి టన్నుకు రూ 245 లు వసూలు చేయడానికి నిర్ణయిం చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఇందులో ప్రభుత్వం రూపాయి కూడా తీసుకోదని, సీనరేజ్ క్రింద వసూలు చేసే రూ.88 మండల పరిషత్ గ్రామ పంచాయితీ ఖాతాలకు ప్రతినెలా జమ చేయ నున్నారన్నారు.నిల్వ కేంద్రాల్లో ఇసుక ధర తెలిసేలా బ్యానర్లు ఏర్పాటు వేస్తార న్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా గనులశాఖ అదికారి పేరిట సంయు క్షంగా బ్యాంక్ ఖాతా తెరవడం జరుగు తుందన్నారు. ఇసుకకు ప్రజలు వెల్లించిన సొమ్ము ను ఆ ఖాతాలో జమచేస్తారన్నారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ ధరల ప్రకారం కొత్తపేట, కపిలేశ్వరపురం జొన్నాడ తాతపూడి, రావులపాలెం 1, రావులపాలెం 2 లలో తవ్వకాలు ఖర్చు, సీనరేజీ ,జీఎస్టీ కి సంబంధిం చి నామమాత్రంగా టన్ను ఇసుకకు రూ 245లు చొప్పున వసూలు చేస్తు న్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని 6 స్టాక్ పాయింట్లలో ఇసుక నిల్వ లు ఉన్నాయని వీటిలో రావు లపాలెం 1 నందు 33,888, టన్నులు, రావులపాలెం 2 నందు 82,089, టన్నులు కొత్తపేట నందు 25,898 టన్నులు, జొన్నాడ నందు 10,590 టన్నులు, తాతపూడి నందు 31,478 టన్నులు కపిలే శ్వరపురం స్టాక్ యార్డ్ నందు 60,188 టన్నులు వెరసి 2,44,131 టన్నులు ఇసుక నిల్వలు ఉన్నట్లు ఆయన తెలిపారు. 7వ స్టాక్ యార్డ్ ఆలమూరు నందు ఇసుక లో సిల్ట్ శాతం ఎక్కువగా ఉన్నందున భవన నిర్మాణాలకు పనికిరాదని నిర్ధారణ కావడంతో స్టాక్ యార్డ్ లో అమ్మ కాలు నిలుపుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# టిడ్కో లబ్ధిదారులను రుణగ్రస్తులను చేసింది జగనే: మంత్రి నిర్మల

- 3 పేజి తరువాయి

ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలను జగన్మోహన్ రెడ్డి విస్మరించారన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు మాట్లాడుతూ పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిందన్నారు. ఇళ్ల సముదాయ ప్రాంగణంలో చిట్టడని తలపిస్తుంటే వాటిని శుభ్రం చేయాలన్న తలంపు మంత్రి నిమ్మలకు రావడం, స్వచ్ఛందంగా తొలగింపు చర్యలు చేపట్టడం అభినందనీయం అన్నారు. టిడ్కో మిగిలిన ఇళ్లను పూర్తిచేసే చిత్తశుద్ధి కూటమికి ఉందని ఈ పనులు గుర్తు చేస్తున్నాయన్నారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం

9.30.కి డయల్ యువర్ కమిషనర్



**కాకినాడ.పెన్ పవర్ జూలై 7 :**ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం పదిన్నర గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు తెలిపారు. స్థానిక శారదా దేవి ఆలయం సమీపంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజల నుంచి నేరుగా సమస్యలపై వినతులు స్వీకరిస్తామన్నారు.అలాగే ఉదయం 9:30 నుంచి పదిన్నర వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు. కార్పొరేషన్ కార్యాలయ ఫోన్ నెంబర్ 0884-2357800 కు సమస్యలు తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ స్థలం ఆక్రమణపై ఫిర్యాదు



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 7:** ప్రభుత్వ భూముల ఆక్రమణల దందా కొనసాగుతోంది. ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ అక్రమార్కులు వాలిపోతున్నారు. ఫిర్యాదులు వస్తున్నా గానీ అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రూ.కోట్ల విలువైన స్థలాలు పరాధీనమైపోతున్నాయి. ఈ క్రమంలో పెద్దాపురం పట్టణ పరిధిలోని సుమారు పది సెంట్లు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని ఫర్ ది పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ గుణ్ణం లక్ష్మణరావు ఆరోపించారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని లూథరన్ హైస్కూల్ ఎదురుగా ఉన్న కనకదుర్గ ఆలయం సమీపంలో గల ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ విషయంపై మున్సిపల్, రెవిన్యూ, రహదారులు భవనాల శాఖల అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో సదరు అధికారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# స్మార్ట్ సిటీలో గణేశ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

నగర గణేశ ఉత్సవ సమితి




**కాకినాడ.పెన్ పవర్ జూలై 7 :**క్రోధినామ సంవత్సర వినాయక చవితి సందర్భంగా స్మార్ట్ సిటీ లో వాడవాడలా గణపతినవరాత్రుల నిర్వహణకు ఆటంకాలు లేకుండా అత్యంత ఘనంగా ఉత్సవాలు నిర్వహించేందుకు తోడ్పాటు చేయాలని నగర గణేశ ఉత్సవ సమితి తీర్మానించింది. దేవాలయం వీధిలోని పైడా చలమయ్య కళ్యాణ మండపంలో సమితి కన్వీనర్ యెనిమిరెడ్డి మాల కొండయ్య అధ్యక్షతన సిటీ రూరల్ పథాధికారుల సమావేశం జరిగింది. సమితి 35వ వార్షికోత్సవం సందర్భం గా జూలై23న వినాయక సాగర్ ప్రాంగణంలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 168వ జయంతి ఆగస్ట్ 7న రూరల్ లో విస్తృతస్థాయి సమావేశం ఆగస్ట్ 15న సాంబమూర్తినగర్ డాల్ఫిన్ కోలనీలో77వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించారు.నగరగ్రామీణ ప్రాంతాల్లో వాడ వాడలా గణపతి ఉత్సవాలునిర్వహించే కమిటీలను సమితిప్రత్యేక ఆహ్వానితులుగా గౌరవసభ్యులు గా భాగస్వామ్యం చేయాలని ప్రతిపాదించారు.చవితి ఉత్సవాలకు నిర్వహణలో ప్రభుత్వశాఖల పరంగా అవసరమైన ట్రాన్స్ కో కరెంటు పోలీస్ మైక్ లైసెన్స్ కార్పోరేషన్ పంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణ నిమజ్జనం రోజున మద్యం అమ్మ కాల నిషేధం పాఠశాలల సెలవు మున్నగు అంశాలపై సమగ్రంగా చర్చించారు.సమితి గౌరవ అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు పూర్వ అధ్యక్షులు దువ్వూరి సుబ్రహ్మణ్యం రూరల్ కన్వీనర్ రంభాల వెంకటేశ్వర రావు సిటీ కన్వీనర్ సాలగ్రామలక్ష్మీ ప్రసన్న గౌరవపథాధికారులు పైండా వేంకటనారాయణ కంచుమర్తి అప్పాజీ సీనియర్ పదాధికారులు మొసలిగంటిసురేష్ కుమార్ బొలిశెట్టి వేంకట రామకృష్ణ కవికొండల భీమ శంకరం బండారు అయోధ్య రామయ్య చిలుకూరి మనోజ్ కుమార్ చెక్కా రమేష్ సరిపెల్ల శ్రీరామ చంద్ర మూర్తి దిలీప్ కుమార్ సదనాని దొడ్డి వీరేంద్ర కర్రి పాపారావు సంగాని సత్యం సి హెచ్ శ్రీనివాసరావు అరిపిరాల శ్రీనివాస్ టి రామారావు ప్రసాద్ చిన్న రాజ్ కుమార్ కామేష్ బాబి ప్రకాష్ మున్నగు వారు పాల్గొన్నారు.

# మరిడమ్మ జాతరకు భక్తుల రద్దీ








**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 7:** భక్తులపాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్న మరిడమ్మ అమ్మవారి జాతర మహెూత్సవాల సందర్భంగా మొదటి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మరిడమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ చేబ్రోలు రామ్మోహనరావు ఆధ్వర్యంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బారికేడ్లు, క్యూలైన్లలో టెంట్లు నిర్మించారు. పలు స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు, చంటి పిల్లలకు పాలు, పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. పెద్దాపురం డీఎస్పీ కె. లతాకుమారి పర్యవేక్షణలో సీఐ వై. రవికుమార్, ఎస్ఐ వెలుగుల సురేష్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ జాతర మహెూత్సవాల్లో భాగంగా జరిగిన చేపల వీధి సంబరం ఎంతగానో ఆకట్టుకుంది.

## నూతన అంగన్వాడి భవనాలు నిర్మించాలి..

- ఆదివాసి జేఏసీ డిమాండ్.
- రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్.



**దేవీపట్నం,పెన్ పవర్,జూలై7:** మండల పరిధిలో ఇందుకూరుపేట,దేవారం, పోతవరం,చిన్నారిగండి, గ్రామాలలో గతంలో నిర్మించిన అంగనవాడి భవనాలు శిధిలా వ్యవస్థకు చేరుకున్నాయి. వాటిని తక్షణమే తొలగించే వాటి స్థానంలో కొత్త అంగన్వాడీ భవనాలు నిర్మించాలని ఆదివాసి నాయకులు డిమాండ్ చేశారు. నూతన భవనాలు నిర్మించాలని ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు,పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నిర్మించిన అంగన్వాడీ భవనాలు లేకపోవడంతో ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రంలో అద్దె భవనాల్లో నడుపుతున్నారు. ఈ విషయంపై గత ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఎటువంటి మార్పు లేదన్నారు. కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి రంపచోడవరం శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, తక్షణమే స్పందించి చిన్నారులు చదువుకునే అంగన్వాడీ భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, మన్నేపల్లి కనకరావు, దూసరి హరిబాబు, సింబోతుల దుర్గాప్రసాద్,ఈరేటి శివ, కోనపర్తి మూర్తి, ఈరేటి మురళి, ఈరేటి నాగేశ్వరరావు,కుంచాల వెంకటలక్ష్మి,అడ్డాల సావిత్రి,ఈరేటి సత్తిబాబు,ఈరేటి రమణ, మన్నేపల్లి రాజేశ్వరి,మన్నేపల్లి సత్య,బి.పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ప్రతి వాడవాడలా దండోరా జెండా ఆవిష్కరించి
- మందా కృష్ణ మాదిగ 59 వ జన్మదిన వేడుకలు ఘనంగా





**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 7:**ఆత్రేయపురం గ్రామం బులిపేటలో డా.బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మాదిగల ఉపకులాల పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరిస్తూ, మందా కృష్ణ మాదిగ 59 వ జన్మదిన వేడుకలు ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భవించి 30 వసంతంలో అడుగుపెట్టిన సందర్భంగా ప్రతి వాడవాడలా దండోరా జెండా ఎగరవేసి తమ నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆత్రేయపురం మండల ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు రాచర్ల అరుణ్ కుమార్ అధ్యక్షత వహించగా,ముఖ్యఅతిది గా మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర వీర రాఘవులు మాదిగ,ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం యాకోబు మాదిగ పాల్గొన్నారు.ముందుగా దండోరా జెండా కొమ్మర వీర రాఘవులు ఆవిష్కరించగా , గబ్బర్ సింగ్ రాజు కేక్ ను కట్ చేసి అందరికీ అందించారు ఈ సందర్భంగా ముదునూరి వెంకటరాజు మాట్లాడుతూ, కృష్ణమాదిగ ఉద్యమం స్ఫూర్తిని,అందరికి తెలియజేయాలని ఈ ఉద్యమం ద్వారా సమాజానికి అన్ని కులాల వారికి ఆరోగ్యశ్రీ, పించనులు అందజేయడం జరుగుతుందని. ఎన్.డి.ఏ అధికారంలో భాగస్వామి అయినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు .కార్యక్రమంలో గంధం యాకోబు మాదిగ మాట్లాడుతూ ఎం.ఆర్.పి.ఎస్ ని స్దాపించి, సమాజంలో అన్ని వర్గాల వారికి న్యాయం చేసి, మాదిగ, మాదిగ ఉపకులాలకు ఎస్.సి వర్గీకరణను సాధించుటకు అహర్నిశలు పాటు పడుచున్న అన్న హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేసినారు. అనంతరం కృష్ణ మాదిగ పాలాభిషేకం చేశారు.ఈ కార్యాక్రమములో ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు ముప్పిడి రాజు, ఎం.ఆర్.పి.ఎస్. మండల ప్రధాన కార్యదర్శి పోసిపోయిన రాజు, కాకిలేటి పొలిసు, కాకిలేటి శ్రీను,ఉందుర్తి శంకర్, లంక ప్రేమ్ కుమార్, సిరిపెల్ల బాబి, కాకిలేటి రాణి, కె.సునీత, దిరిసిన ఆంజనేయులు, కాకిలేటి రవిప్రకాష్ తదితరలు పాల్గొన్నారు.

## కాలినడకన ద్వారకాతిరుమల వెళ్లిన రేఖపల్లి ముత్యాలరావు



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 7:**ద్వారకాతిరుమల కాలినడకన వెళ్లి వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కు తీర్చుకొన్న మాజీ ఎంపీటీసీ, టీడీపీ సీనియర్ నాయకులు రేఖపల్లి ముత్యాలరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కొవ్వూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు విజయం సాధిస్తే కాలినడకన వస్తానని మొక్కుకున్నట్లు తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలో ముప్పిడి వెంకటేశ్వరరావు భారీ మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో రావూరుపాడు నుండి ద్వారకాతిరుమల వరకు కాలినడకన వెళ్లి స్వామి వారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నట్లు రేఖపల్లి ముత్యాలరావు తెలియజేశారు. సిద్దా దుర్గారావు, రేఖపల్లి వీర వెంకట్రావు, బండారు శ్రీనివాస్, దేవరెడ్డి సతీష్, సిద్దిన శ్రీనివాస్, కోడి శంకర్ తదితరులు మొక్కు తీర్చుకున్న వారిలో ఉన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు

- ప్రతిభావంతుల దంపతులకు మూడు చక్రాల మోటార్ సైకిల్ బహుకరణ.




**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 7:** స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రతిభావంతుల సేవలు నిరుపమానం అని సామ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ అధినేత లండన్ డాక్టర్ మోహిత్ కృష్ణ అన్నారు. మీడియాలో వచ్చిన ప్రత్యేక కథనం ద్వారా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీవ్యాల్ ఆధ్వర్యంలో అమెరికాకు చెందిన మాకల శరత్ సౌజన్యంతో సమకూర్చిన మూడు చక్రాల మోటార్ సైకిల్ ను రావులపాలెం కు చెందిన అంధుడైన కనకరాజు, దివ్యాంగురాలు ఎస్ రమణమ్మ దంపతులకు ఆదివారం మ్యాజిక్ హౌస్ వద్ద డాక్టర్ మోహిత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహిత్ కృష్ణ మాట్లాడుతూ ఇలాంటి వారిని గుర్తించి వారికీమూడు చక్రాల మోటార్ సైకిల్ అందజేయడం చాలా అభినందనీయం. అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం లో దివ్యాంగురాలు ఎస్ రమణమ్మ మాట్లాడుతూ నేను వికలాంగురాలు నా భర్త అందుడు నేను నడవలేని పరిస్థితి పత్రికలో చూసి స్ఫూర్తి ఫౌండేషన్ హైదరాబాద్ వారు నాకు మోటార్ సైకిల్ అందజేయడం చాలా సంతోషం గా ఉంది నాకు సహాయం చేసిన దాతమాకల శరత్ ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మరుపూరి శేఖర్ డైరెక్టర్ స్ఫూర్తి ఫౌండేషన్, శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.

# జనసేనలోకి చేరిక



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 7:**స్థానిక జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస ఆధ్వర్యంలో గోపాలపురం నియోజకవర్గం నుంచి వైసిపి నాయకులు ఆదివారం భారీగా జనసేనలో చేరారు. గోపాలపురం జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సువర్ణ రాజు నేతృత్వంలో నల్లజర్ల మండలం సింగరాజుపాలెం గ్రామం నుంచి భారీగా నాయకులు చేరారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విధానాలు నచ్చి కొత్తగా జనసేనలో చేరే వారందరినీ ఆహ్వానిస్తామని తెలిపారు . కానీ జనసేన లో మొదటినుంచి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రజల కోసం సేవ చేయాలని తలచిన ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ ఆహ్వానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరాజుపాలెం వైయస్సార్ పార్టీ సర్పంచ్ గద్దె బాలగంగాధర్ తిలక్,వార్డు సభ్యులు జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అచ్యుత సత్యనారాయణ, ఆ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ దొండపాటి బాబు, ప్రగడ శ్రీను పాల్గొన్నారు.

## కలెక్టరేట్ నందు మెగా జాబ్ మేళా.

**అమలాపురం పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జూలై 8:** నిరుద్యోగ యువత ప్రగతి కోసం పరిశ్రమలు సేవా రంగాల సమన్వయంతో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల తొమ్మిదో తేదీ మంగళవారం వికాస ఔట్సోర్సింగ్ జిల్లా సంస్థ వారి ఆద్వర్యంలో జాబ్ మేళా నిర్వహి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల తొమ్మిదో తేదీ మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు వికాస అవుట్సోర్సింగ్ సంస్థ జిల్లా కార్యాలయము నందు జాబ్ మేళా నిరుద్యోగ యువతతో నిర్వహిం చను న్నట్లు ఆయన తెలిపారు ఐ టెక్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ అమలాపురం నందు ట్రైనీ డెవలపర్ గా బీఎస్సీ, బీసీఏ,బీటెక్ కోర్సులలో విద్యాభ్యాసం పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు. ఈ యొక్క అర్హతలు పొందిన వారు అరబిందో ఫార్మా కాకినాడ నందు టెక్నీషియన్ గా పని చేయుటకు ఐ టి ఐ ఫిట్టర్ మరియు ఎలక్ట్రీషియన్ కోర్సులలో ఉత్తీర్ణత సాధించిన వారు మరియు కెమిస్ట్ గా పని చేయుటకు బీఎస్సీ బయో టెక్నాలజీ ఎంఎస్సీ మైక్రో బయాలజీ చదివి 2022 నుండి 2024 మధ్య ఉత్తీర్ణులైన వారు దీనికి అర్హులని పేర్కొన్నారు. రాకమన్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీ కాళహస్తి నందు ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ డిగ్రీ చదివిన వారికి పై ఉద్యోగాలకు వికాస ఔట్సోర్సింగ్ సంస్థ జిల్లా కార్యాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ యొక్క అవకాశాన్ని జిల్లాలో గల అర్హత ఆసక్తి కలిగిన నిరుద్యో గ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆసక్తిగల యువతీ యువకులు మరిన్ని వివరాల కొరకు వికాస అవుట్సోర్సింగ్ సంస్థ జిల్లా మేనేజర్ గోళ్ల రమేష్ వారిని చరవాణి నెంబర్ 7989 057588 నందు సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటన లో తెలిపారు

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**గంగవరం, పెన్ పవర్ , జులై 7:** ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మార్పీఎస్ అల్లూరు జిల్లా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నిడమర్తి చిన్నబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండలంలోని రాజవరంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ జరిపి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్న బాబు మాట్లాడుతూ1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈడుముడి గ్రామమునందు ఎమ్మార్పీఎస్ ఉద్యమం కృష్ణన్న ప్రారంభించారనన్నారు. 30 సంవత్సరాల నుండి సుదీర్ఘమైన ఉద్యమాలు అనగా ఏబిసిడి వర్గీకరణ కోసం మాదిగ ఉప కులాల సమానమైన ఫలాల హక్కు కోసం అలాగే ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్, వితంతువుల పెన్షన్ తదితర అంశాలపై ఎనలేని పోరాటాలు చేస్తూ జీవించారని ఆయనను కొనియాడారు .ఏబిసిడి వర్గీకరణ అమలవుతే మాదిగ ఉప కులాలలో ఉన్నటువంటి విద్యావంతులకు ఉద్యోగాలలో సమాన వాటా వర్తిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు .అలాగే నెల్లిపూడిలో మండల కమిటీ అధ్యక్షుడు ఎం ప్రసాదరావు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపాలెం మాజీ సర్పంచ్ తుర్రం రంగబాబు, టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు, జనసేన గోకవరం మండల ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, సతీష్ రెడ్డి ,ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకట్రావు, బాపిరాజు, చిన్ని, దినేష్, కుమార్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రహదారి శుభ్రం.. గ్రామస్తులకు క్షేమం



**పోడూరు పెన్ పవర్ జూలై -07 :** అది పోడూరు మండలం మట్టపర్రులోని పావుళ్ళమ్మ గుడి నుంచి జగనన్న కాలనీకి వెళ్లే రహదారి. కురుస్తున్న వర్షాలకు గ్రావెల్ రోడ్డు నిత్యం గ్రామస్తులకు అవస్థలు తప్పడం లేదు. ఇటీవల ట్రాక్టర్ల పై మట్టిని తరలించడంతో మట్టి చేరడం ఎడతెరిపి లేని వానతో ఆ రహదారి చిద్రంగా మారింది. స్థానిక సర్పంచి దొమ్మేటి శ్రీను గ్రామస్తుల ఇబ్బందులు గుర్తించి రహదారిపై చేరిన మట్టిని ఆదివారం కూలీల సాయంతో తొలగించి శుభ్రం చేయించారు. గతంలో మట్టి కారణంగా వాహనాల పై వెళ్తూ చోదకులు జారి పడి గాయాల పాలవుతున్నారు. గ్రామస్తులు అవస్థలు పడకుండా సర్పంచి దగ్గరుండి రహదారిని శుభ్రం చేయడంతో క్షేమకరమైన ప్రయాణానికి సర్పంచి కృషి పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తూడు తొలగించండి



**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, జులై 7:**పెంటపాడు మండలం పరిమళ వద్ద సాగునీటి తూము తూడుతో నిండిపోయింది. వయ్యేరు కాలువ బోడపాడు డ్రెయిన్ పరిమెళ్ళ వద్ద రైతులకు సాగునీరు కొరకు ఏర్పాటుచేసిన తూము గుర్రపు డెక్కతో నిండిపోయింది. దీంతో వివిధ గ్రామాలకు చెందిన రైతులు, పెంటపాడు మండలం తెలుగు రైతు అధ్యక్షులు బుద్ధన ధనరాజు, కస్పా పెంటపాడు సర్పంచ్ పీతల సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మీ సమస్యను తీసుకెళ్లారు. ఆయన పెంటపాడు మండలం ఎంపీడీవో బాలాజీ ని సంఘటనా స్థలికి వెళ్లి నిశితంగా పరిశీలించి సమస్యను పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. కొద్ది రోజుల క్రితం ఎంపీడీవో బాలాజీ ఈ డ్రెయిన్ ను సందర్శించారు. ఇది మనుషుల వల్ల జరిగే పని కాదని, జెసిబి ద్వారా చేయాలని సూచిం చారు. ఈ సందర్భంగా బుద్ధన ధనరాజు,పీతల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ వేసవిలో ఉపాధిహామీ పథకం ద్వారా తీసిన చెత్తను కాలువలో వదిలేశారని చెప్పారు. పరిమళ్ల వద్ద రైతుల కోసం ఏర్పాటు చేసిన తూములో ఈ గుర్రపుడెక్క అడ్డుగా ఉందని తెలిపారు. ఇది పూర్తిగా కాలువ అడుగుభాగం నుండి పేరుకుపోయిందని చెప్పారు. దానిని తొలగించడానికి ఆకుతీగపాడు, కస్పా పెంటపాడు, ముక్కేపురం గ్రామాలకు చెందిన రైతులు శతవిధాలా ప్రయత్నించినా కొడవళ్లు, కత్తులతో నరికినా గుర్రపు డెక్క రాకపోయేసరికి, రైతులు ఆందోళన చెందుతున్నారు. గుర్రపు డెక్క అడ్డు ఉండడంతో ఆకుమడులు వేసిన పొలాల్లో నీరు బయటకు రాలేని పరిస్థితి. రైతులు పూడికను తొలగించే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. మనుషులతో పని అయ్యే అవకాశం లేనందున, ప్రస్తుతం పూడికను తొలగించడానికి కాంట్రాక్టర్ తో మాట్లాడి నట్టు తెలిసింది. జెసిబి తో పూడికను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

## గండి పోచమ్మ తల్లి అమ్మవారి దర్శనాలకు భారీగా భక్తులు..





**దేవీపట్నం,పెన్ పవర్,జులై7:** అమ్మవారి దర్శనంతో భక్తులు తరించారు. మొక్కులు చెల్లించుకునేందుకు విశేష సంఖ్యలో భక్తులు వచ్చారు. ప్రసిద్ధి పుణ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. దేవీపట్నం మండలంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి దేవస్థానం భక్తులతో కలకలలాడింది. ఆదివారం కావడంతో వేల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం ఎంతో మంది భక్తులు బారులు తీరారు. ఆలయ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆదివారం భక్తులు ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు. గండి పోచమ్మ తల్లి దర్శనానికి విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని చూడడానికి వచ్చారు. భక్తులు గోదావరి నదిలో స్నానాలు చేసే అమ్మవారిని దర్శించుకున్నారు.సుమారు 5000 మంది భక్తులు వచ్చారని, ఆదాయం 27,375 రూపాయలు వచ్చిందని ఆలయ అధికారులు తెలియజేశారు.

# కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుద్దాం

- ఎస్సీ వర్గీకరణకు సమిష్టిగా పని చేద్దాం
- జై మాదిగ అంటూ హెూరెత్తిన నినాదం



**పోడూరు, పెన్ పవర్, జూలై-07:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, మాదిగ జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడవాలని ఎమ్మార్పీఎస్ పోడూరు మండల గౌరవ అధ్యక్షుడు లూటీగుర్తి శ్యాంబాబు అన్నారు. పోడూరు మండలంలో వాడవాడలా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెనుమదం గ్రామంలో లంక వారి పేటలో జరిగిన వేడుకల్లో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పెనుమదం సర్పంచ్ తానేటి బాబురావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యార్లగడ్డ రత్న రాజు, పెనుమదం గ్రామ ఎనిమిది పేటల అధ్యక్షుడు బోసుపాముల నాగరాజు, గౌరవాధ్యక్షుడు నూటికుర్తి శ్యాం బాబు మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చిన్న బాబు మాదిగ, పాలకొల్లు నియోజవర్గ అధ్యక్షులు కాటూరి సువర్ణరాజు మాదిగ, పాలకొల్లు గౌరవ అధ్యక్షులు ఒల్లంపర్తి ప్రభాకర్ రావు మాదిగ, ఉపాధ్యక్షులు తెన్నేటి పుష్పరాజు మాదిగ, పాలకొల్లు మండల అధ్యక్షులు సిద్దులో గాంధీ మాదిగ పొడూరు మండల అధ్యక్షులు రేజర్ల నాగేంద్రబాబు మాదిగ, లంక శ్రీను చిత్తుగుళ్ల సురేష్ చదలవాడ బాబురావు, యార్లగడ్డ శామ్యూల్, కాటూరి మూర్తి బాబు, లంక చిన్ని, ఎమ్మార్పీఎస్ పాలకొల్లు నియోజవర్గ అధ్యక్షులు కాటూరి సువర్ణరాజు మాదిగ పాల్గొని మాట్లాడారు. జై మాదిగ జై మందకృష్ణ మాదిగ జై మాదిగ అంటూ హెూరెత్తిన నినాదాలు చేశారు.

## వాడవాడల ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెనుమంట్ర, పెన్ పవర్,జూలై-07:** ఆచంట వేమవరం కూడలిలో ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకలు ఏం.ఎస్.పి నాయకులు కనపాల పెద్ది రాజు అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి ఎమ్మెర్పిస్ జెండాను ఆవిష్కరించి, క్రిష్ణ మాదిగకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి కేకే కట్ చేశారు. ఈ సందర్బంగా ఎంపీపీ మాట్లాడుతూ మాదిగలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎం ఎస్ పి నాయకులు తొత్తరమూడి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ అతి త్వరలో అయ్యే అవకాశాలు చాలా ఎక్కువ ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దిగుమర్తి వెంటేశ్వరావు, బి. కె, అందే గణపతి, గుత్తుల శేఖర్, సిర్రా బాలాజీ,బి. గోపాల కృష్ట, ప్రసాద్, ఆకుమర్తి మోహన్, కొండేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యధాతధంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం.



**అమలాపురం,, పెన్ పవర్, స్టాప్ రిపోర్టర్,జూలై 7:** ఈ నెల ఎనిమిదో తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్లో యధా విధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా డివిజన్ మండల స్థాయిలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. అర్జీదారులు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి రాతపూర్వకంగా తీసుకువచ్చి తగు పరిష్కార మార్గాలు పొందాలని ఆ ప్రకటనలో ఆయన విజ్ఞప్తి చేశారు

## డా. వైయస్సార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**పెనుమంట్ర,పెన్ పవర్,జూలై-07:**నేడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్బంగా ప్రతీ గ్రామంలో వైయస్సార్ విగ్రహం వద్ద ఉదయం నుంచి ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని పశ్చిమ గోదావరి జిల్లా వైకాపా ఐటీ వింగ్ సెక్రటరి పడాల సతీష్ రెడ్డి వైకాపా అభిమానులను, కార్యకర్తలను కోరారు. ఈ వేడుకల్లో వైకాపా శ్రేణులు, వైయస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుకలు జయప్రదం చేయాలని కోరారు.

## రామ కృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం






**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,జూలై 7:** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అధ్వర్యంలో ఆదివారం వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు.ఈ వైద్య శిబిరం లో డాక్టర్.వి.సుబ్బారావు, డాక్టర్ దాసరి ఉమ మహేష్ డాక్టర్ ఎస్. సంపత్ కుమార్ పాల్గొని సుమారు 150మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు ఈ వైద్య శిబిరం లో అవసరం అయిన 64మందికి రక్తపరీక్షలు, 09 మందికి థైరాయిడ్ పరీక్షలు, , 09గురికి ఫిజియథెరపీ లు, 19మందికి ఎక్స్ రే లు, ఒకరికి ఇసీజీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు. రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ కోరారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, , వాలంటీర్ కామన కృష్ణ మూర్తి సిబ్బంది పాల్గోన్నారు.



## సి ఆర్ టి నుండి రెగ్యులర్ అయిన ఉపాధ్యాయులకు నేటి అందని వేతనాలు

**వై రామవరం,పెన్ పవర్, జూలై 7 :** ఐ టి డి ఎ పరిధిలో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ (సి ఆర్ టి )లు గత కొంతకాలం నుండి పనిచేస్తూ రెగ్యులర్ అయినా నేటికీ వేతనాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



PROCEEDINGS OF THE DEPUTY DIRECTOR (TW), RAMPACHODAVARAM
PRESENT : SRI K ABSALOM
Proceedings No. D6/DD(TW)/181/2023 Dated: 09
Sub: Public Services- Tribal Welfare Department -Regularisation of Services of Contract Employees as per th provisions of Act 30 of 2023 and G.O. Ms. No.114, Finance (HR-I, Plg & Policy) Department, dated 2 - Orders - Issued.
Ref: 1. Andhra Pradesh Regularisation of Services of Contract Employees Act-2023 (Act 30 of 2023).
2. G.O.Ms.No.114, Finance(HR-I, Plg. & Policy)Department, dated 21-10-2023.
3. Circular Memo No.2099702/FIN01-HROPDPP(OCE)/82/2023, dated 13-12-2023.
4. U.O.Note No. 2377118/FIN01-HROPDPP(OCE)/43/2024, (SOW03/1), 06/03/2024.
5. G.O.Ms.No. 10, Social Welfare Secretariat, 07/03/2024
ORDER:
1. The Government of Andhra Pradesh have enacted the Andhra Pradesh Regularisation of Services Employees Act, 2023 (Act 30 of 2023) and subsequently issued orders in the 2nd reference cited above, conditions for regularisation of services of the contract persons working in Government Departments.
2. In the reference 3rd read above, detailed operational guidelines were issued to process the proposals for re through an online application by the HoD and the Administrative Department in Secretariat, DTA Department.
3. The Government, in the reference 5th cited, has issued orders permitting the regularization of the servi Reddy Kathula, who has been working on contract basis in the post School Assistant (Maths) at Ashram Busigudem.
4. The individual is hereby regularized as School Assistant (Maths) with effect from 01.04.2024, in the tim G-XVII (44570-127480) as per RPS 2022 and posted to Ashram Girls High School Addateegala in the exi This appointment procedure and services of the individual shall be governed by the Andhra Pradesh T Subordinate Service Rules.
5. Thus, the individual is governed by the following conditions as prescribed in the reference 5th cited.
i. The date of effect of the regularisation shall be from 01-04-2024 FN, irrespective of date of issue of order or the date of joining in the post regularised. In the cases, where the date of joining is after 01 monetary benefit shall be applicable prospectively, i.e. from date of joining in the post regularised.
ii. The individual shall not claim any type of retrospective benefit, whatsoever, i.e. counting of th rendered on contract basis, etc. at any point of time and for any purpose in the future.
iii. The individual shall hold last rank (junior most) amongst all the regular employees working in the of post as on 01-04-2024.
iv. The inter-se seniority shall be arrived at by the appointing authority, based on the date of joini basis, & in case of the date of joining being the same, the inter-se seniority will be based on the date
v. The service & procedure of appointment shall be governed by Andhra Pradesh Tribal Welfar Service Rules

రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ విద్య విభాగంలో రెండు దశాబ్దాలుగా పనిచేస్తూ సార్వత్రిక ఎన్నికల ముందు రెగ్యులర్ అయిన సి ఆర్ టి లకు నేటికీ జీతాలు అందలేదని అంటున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన రెగ్యులర్ ఆర్డర్లను, ప్రస్తుత ప్రభుత్వం నిలుపుదల చేసిందని కొందరు సి ఆర్ టి లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో సుమారు 70 మంది సిఆర్టి లను రెగ్యులర్ చేయడం జరిగిందని విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది. రెగ్యులర్ అయిన సిఆర్టిలు ఏప్రిల్ ఒకటవ తేదీనే విధుల్లో జాయిన్ అయినట్లు తెలిసింది. వీరి యొక్క జీతపు బిల్లును ట్రెజరీల్లో సబ్మిట్ చేసిన పాస్ కాలేదని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. సిఆర్టిగా పనిచేస్తూ రెగ్యులర్ అయిన ఉపాధ్యాయుల విషయమై అడ్డతీగల ట్రెజరీ సిబ్బందిని వివరణ కోరగా సి ఎఫ్ ఎం ఎస్ లో ఓపెన్ కావడం లేదని అన్నారు. సిఆర్టి లు రెగ్యులరై సుమారు నాలుగు నెలలు కావస్తున్నా నేటికీ జీతాలు రాకపోవడంతో పలువురు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

## సమస్యల పరిష్కారానికే సర్వ సభ్య సమావేశం

**-రాజ్యసభ సభ్యులు బోస్**

**కాజులూరు,పెన్‌పవర్,జూలై7:**మండల పరిషత్ సర్వసభ్యసమావేశం ఆదివారం ఎంపీపీ మాత భారతి అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి మాత్రమే మండల సర్వసభ్యసమావేశం జరుగుతోందన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బోస్ అన్నారు.గ్రామాల్లో అధికారులు ఏపనులు చేసినా స.ర్పంచుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా పలు శాఖలకు చెందిన నివేదికలను ఆయా మండల స్థాయి అధికారులు సభ్యుల దృష్టిలో ఉంచగా, రెవెన్యూ శాఖకు సంబంధించి ఇంతవరకు ఎంత మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారని బోస్ డిప్యూటీ తహాశీల్దారు శ్రీనివాస్‌ను వివరణ అడిగారు.దీంతో ఆయన సమాధానం చెప్పలేక మౌనం వహించడంతో ఎంపీ అసహనం వ్యక్తం చేశారు.ఎంతమందికి ఇంకా ఇళ్లస్థలాలు ఇవ్వాల్సిఉందో తెలియాలి,ఎన్నిఎకరాలవరకు భూసేకరణ చేయాలో పూర్తి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ఆశాఖ అధికారులపై ఉందన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు హంగు ఆర్భాటాలకు పోకుండా ఏపాఠశాలల్లో నాణ్యమైన విద్యనందిస్తున్నారో చూసుకొని మీ పిల్లలను చేర్పించాలన్నారు.ప్రయివేటు పాఠశాలల్లో క్వాలీఫైడ్ టీచర్లు ఉండటంలేదని గుర్తుచేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందన్నారు.అనంతరం ఎంపీటీసీ సభ్యురాలు కొప్పన లక్ష్మి మాట్లాడుతూ గృహ నిర్మాణ సమస్యలపై హౌసింగ్ ఏఈ,సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు దరఖాస్తు చేసినా సరైన సమాధానం ,సమాచారం ఇవ్వడంలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.మరలా జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అరకొర సమాచారంతో కాకుండా పూర్తి సమాచారంతో హాజరు కావాలని బోస్ సూచించారు.ఈ సమావేశానికి జడ్పిటీసీ సభ్యులు వనుం వెంకట సుబ్బారావు,వైస్ ఎంపీపీలు రేఖాడి విజయ,పెద్దిరెడ్డి వెంకటరమణ, ఇన్ చార్జి ఎంపీడీవో పి.నాగేశ్వర శర్మ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల వ్యవసాయ అధికారి ఏవో వి.అశోక్, ఎలక్ట్రికల్ ఏఈ సూర్యనారాయణ,ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్,ఆర్ అండ్ బి ఏఈ లక్ష్మి ప్రసన్న, డ్రైయిన్స్ ఏఈ సాయి చంద్రిక, ఏపీఎం అనీల్‌కుమార్, పంచాయతీరాజ్ జేఈ భవానీశంకర్, ఈవోపీఆర్డీ కొండల రావు, సీనియర్ అసిస్టెంట్ రంగనాయకులు,ఏపీవో వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు , చరణ్,మైథిలీ,తదితరులు హాజరయ్యారు.




## అర్ధరాత్రి పారిశుద్ధ్య పనులు పరిశీలన-సమస్యలు అడిగి తెలుసుకున్న కమిషనర్



**కాకినాడ. పెన్ పవర్ జులై 7 :**నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రాత్రి వేళల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ జే వెంకట్రావు శనివారం అర్ధరాత్రి పరిశీలించారు.విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులతో మాట్లాడి విది నిర్వహణలో వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.సర్పవరం నుంచి భానుగుడి సినిమా రోడ్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి మూడు లైట్ జంక్షన్ వరకు పారిశుద్ధ పనులు పర్యవేక్షించారు. అలాగే నైట్ శానిటేషన్ వర్కర్స్ సమస్యలు కూడా త్వరలోనే పరిష్కరింప పడతాయన్నారు. ఆయన వెంట మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ పృద్వి చరణ్,శానిటరీ సూపర్ వైజర్ రాంబాబు,మేస్త్రి దుర్గారావు తదితరులు ఉన్నారు.

## విఆర్వో మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం





**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, జూలై 7:** రంపచోడవరం విఆర్వో మిర్తివాడ గణపతి రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సంతాపం వ్యక్తం చేశారు.రంపచోడవరం రెవిన్యూ డివిజన్లో వీఆర్వో గా విధులు నిర్వహిస్తున్న మిర్తివాడ గణపతి రెడ్డి రంపచోడవరంలో ఆదివారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు.ఆయన మరణవార్త వినగానే వెంటనే వారి ఇంటి వద్దకు వెళ్లి వారి భౌతిక కాయానికి రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ నివాళులు అర్పించారు. వారి ఉద్యోగ రీత్యా ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... మిర్తివాడ గణపతి రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే శిరీష దేవితో పాటు మాజీ శాసనసభ్యులు బాబు రమేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**గణపతి రెడ్డి సేవలు మరువలేనివి:**
రంపచోడవరం విఆర్ఓగా మిర్తివాడ వీర గణపతి రెడ్డి చేసిన సేవలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రంపచోడవరం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అక్రమ్ జిలాని అన్నారు. గణపతి రెడ్డి ఎన్నికల సమయంలో చేసిన సహకారం గురించి కొనియాడారు. ఆయన అకాల మృతికి అసోసియేషన్ తరపున ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రవీంద్ర, అలెగ్జాండర్, భాష, పాల్ బాబు, లక్ష్మణ్ తదితరులు గణపతి రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## ఘనంగా ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**పెనుమంట్ర, పెన్ పవర్,జులై-07:**మండలంలో మార్టేరు గ్రామ కూడలిలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేటికి 30 సం.రాలు పూర్తవుతున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఉండ్రాజవరపు సురేష్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎం ఎస్ పి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు పలివెల పైడియ్య మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేటికీ 30 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ 30 సంవత్సరాల్లో కేవలం మాదిగలకే కాక సమాజంలో అన్ని వర్గాలకి న్యాయం జరిగేలా ఎమ్మార్పీఎస్ పోరాటం చేసిందన్నారు. ఈ పోరాటంలో భాగంగా ఆరోగ్యశ్రీ పథకం రావడానికి మరియు వృద్ధులు, వితంతువుల, పెన్షన్ పెరగడానికి ఉద్యమం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగక అన్ని సామాజిక వర్గాలు కృతజ్ఞతలు తెలియ జేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం వచ్చిన తర్వాతే వికలాంగులకు గుర్తింపు వచ్చిందని అన్నారు. మందాకృష్ణ ఉద్యమం ద్వారా వికలాంగులకు పెన్షన్ పెరిగి రూ. 3000 నుంచి ఒకే సారిగా రూ.6000 పెన్షన్ తీసుకుంటున్నామంటే ఇది కేవలం ఎమ్మార్పీఎస్ ఉద్యమంవల్లే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో చదలవాడ మాణిక్యాలరావు, కప్పల చిట్టిబాబు, ఉందుర్తి చిరంజీవి, ఉందుర్తి శ్రీను, తత్తరమూడి వరప్రసాదు, నేదూరి భాగ్యరాజు, యార్లగడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో వెంకటేశ్వరస్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే ముప్పిడి



**కొవ్వూరు, పెన్ పవర్, జులై 7:**తిరుపతిలో కొవ్వూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకులు కాకర్ల సత్యేంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలిసి వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం జరిగిందని, స్వామి ఆశీస్సులు కొవ్వూరు నియోజకవర్గానికి కలిగి ప్రగతి పథంలో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నాదెళ్ల శ్రీరాం, మద్దిపట్ల సురేష్, కూచిపూడి గణేష్, బొల్లిన నాగేంద్ర, బొడ్డు కేశవ, ఉండవల్లి గోపాల్, పత్తిపాటి శశాంక్, అల్లూరి శివ, నిమ్మగడ్డ అశోక్, బొడ్డు చౌదరి, కొడవటి రవి కుమార్, దొంగ రామకృష్ణ, ఇడుపుగంటి సుబ్బారావు తదితరులు తదితరులు స్వామిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## పారదర్శకంగా వినియోగదారులకు
# ఇసుక సరఫరా!

- నేటి నుంచే నూతన ఇసుక విధానం అమల్లోకి..
- పలమనేరు రెవిన్యూ డివిజనల్ అధికారి



**పలమనేరు జూలై 07,(పెన్ పవర్):**రాష్ట్రప్రభుత్వం సూచనలు మేరకు అత్యంత పారదర్శకంగా ఇసుకను వినియోగదారులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.మనోజ్ రెడ్డి ఆదివారం తెలిపారు. శనివారం చిత్తూరుజిల్లా కలెక్టరు సమీక్షిస్తూ.. పలమనేరు రెవిన్యూ డివిజనల్ గంగవరం మండలం నందు బైరెడ్డిపల్లి క్రాస్ రోడ్డు (నాలుగు రోడ్లు) నందు ఇసుక స్టాక్ పాయింటు వద్ద ఇసుక ఒక మెట్రిక్ టన్నుకు రూ.200 గా నిర్ధారించడం జరిగిందనని, నేడు అనగా 8వ తేదీన ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు మరియు 9వ తేదీ నుండి ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుక ఇవ్వాల్సి ఉంటుందని, ఆన్‌లైన్ యూపీఐ ద్వారా మాత్రమే చెల్లింపులు జరపవలెనని అన్నారు. రోజుకి ఇసుక డిపో నుండి 300 మెట్రిక్ టన్నులు మాత్రమే లోడింగ్ చేయబడునని మరియు మిగిలిన వారికి మరుసటిరోజు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని మరియు ఇతర జిల్లా మరియు ఇతర రాష్ట్రాల వారికి అనుమతులు ఇవ్వబడవని ఆయన తెలిపారు.


## క్రీడా కారులకు అండగా ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ - డాక్టర్ మన్సూర్ బాషా



**ఆత్మకూర్ , పెన్ పవర్, జులై 07:**శ్రీశైలం నియోజకవర్గం లో క్రీడల పరంగా ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ కి మంచి గుర్తింపు ఉందని ప్రముఖ వైద్యులు డాక్టర్.మన్సూర్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ కార్యాలయాన్ని స్పోర్ట్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్ ఆహ్వానం మేరకు సందర్శించారు. ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ వారు మహిళల కోసం నిర్వహిస్తున్న కుట్టుమిషన్ కేంద్రాన్ని పరిశీలించారు. మహిళల కోసం ఉచితంగా కుట్టుమిషన్, బుట్టల అల్లికలు, ఉలన్ వర్క్ ఉచితంగా నేర్పించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం గర్వించదగ్గ విషయమన్నారు. రానున్న రోజుల్లో తమవంతు సహాయసహకారాలు ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ వారికి ఉంటాయని తెలిపారు. బీద క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి వారికి జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో అవకాశం కల్పించడం ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ కే సాధ్యమన్నారు. మంచి కార్యక్రమాలు చెయ్యడం వల్ల సమాజం లో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ పస్పిల్ మున్నా,కోశాధికారి నాగూర్ ఖాన్, మోమిన్.హుస్సేన్ సాహెబ్ అంజుమన్ ఏ ఖబ్రస్తాన్ కమిటీ చైర్మన్ మోమిన్.ఇబ్రహీం ఖలీలుల్లా,మోటార్.షఫీవుల్లా, బైరాపురం రహమ్ పాల్గొన్నారు.


## నంద్యాల జిల్లా సగర సేవా సంఘం అధ్యక్షుడిగా న్యాయవాది ఇమ్మడి అనిల్ కుమార్





**పెన్ పవర్, నంద్యాల,జులై 07:**నంద్యాల పట్టణంలో ఆదివారం సగర సేవా సంఘం నూతన కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా ఇమ్మడి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్, కోశాధికారిగా నంద్యాల వెంకటేశ్వర్లు, న్యాయ సలహాదారుడిగా చంద్రశేఖర్, వైద్య విభాగ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సురేష్ కుమార్, లక్ష్మీనారాయణ హాజరయ్యారు. అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ సోమవారం శ్రీ నాగులకట్ట ఆలయంలో నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు డా.సాయి ప్రణీత్, రోటరీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రోటరీ ప్రతినిధులు కైలాస్ నాథ్ రెడ్డి, బాలకృష్ణ, సగర కుల పెద్దలు నంద్యాల వెంకట సుబ్బయ్య, బాల వీరయ్య, సురేష్ కుమార్, లక్ష్మీ నారాయణ, చింతా శ్రీనివాసులు, చిన్న పుల్లయ్య, జగన్నాథం, చిలకల సిద్దయ్య, వెంకటేశ్వర్లు, సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కబ్జా స్థలాన్ని పరిశీలించిన మంత్రి సుభాష్





- అంజనీ కుమారికి న్యాయం జరగాలి
- పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి

**కాజులూరు,పెన్‌పవర్,జూలై7:**రామచంద్రపురం నియోజవర్గంలో కబ్జాదారులకు మంత్రి హెచ్చరిక చేశారు.గంగవరం మండల పరిధిలోని కోటిపల్లి గ్రామానికి చెందిన ఆరాధ్రి అంజనీ కుమారి స్థలం కొంతమంది కబ్జా దారులు ఆక్రమించి .. దాంట్లోనే షెడ్డు నిర్మించి,ఆమెను బెదిరిస్తున్నారని ఆమె గంగవరం పీఎస్‌లో ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం ఉదయం కబ్జాకు గురైన స్థలాన్ని మంత్రి పరిశీలించారు. స్థలాన్ని ఆక్రమించినవారు ఎవరైనా సరే ఉపేక్షించేదిలేదని మంత్రి హెచ్చరించారు.ఆ వృద్ధ మహిళకు మంత్రి ధైర్యం చెప్పారు.స్థానిక తహశీల్దారుతో ఫోన్‌లో మాట్లాడి అంజనీకుమారికి న్యాయం జరగాలని ఎమ్మార్వోను, పోలీసులను మంత్రి ఆదేశించారు.అంతకు ముందు రామచంద్రపురం జగన్నాయకులపాలెంలో మంత్రి పర్యటించి రోడ్ల పరిస్థితిని పరిశీలించారు.రెండు రోజుల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయడం జరుగుతుందని మంత్రి ఆ గ్రామస్తులకు హామీ ఇచ్చారు.అలాగే కాజులూరు మండలంలోని శలపాక గ్రామంలో ఆయన పారిశుధ్యపనులు పరిశీలించారు.అనంతరం గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు ఇంటివద్ద నిర్వహించిన ప్రైవేటు కార్యక్రమానికి మంత్రి సుభాష్ హాజరయ్యారు.ఆయనతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు, హాజరయ్యారు.ఈ నేపథ్యంలో సర్పంచ్ తనయ విష్ణు దీపశ్రీని మంత్రి ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు,జనసేన పార్టీ ఇన్ ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,డేగల సతీష్,రేవు శ్రీను,గుత్తుల బుల్లిరాజు,గుబ్బల ఏసురాజు ,తోట కృష్ణ, చుండ్రు వీర్రాజు చౌదరి,సర్పంచ్‌లు నరాల సుబ్బరాజు,పోతురాజు బాబూరావు,జ్యోతికుమార్,భూపతిరాజు వెంకట సూర్యనారాయణ రాజు, నెల్లి బ్రహ్మాజీ,వడ్డపాటి భాస్కరరావు,గుబ్బల నాగరాజు,గంజా సూరిబాబు,ఎంపీటీసీ దడాల రమేష్,మాధవరపు దొరబాబు,సలాది పుష్పావతి,పంచాయతీ కార్యదర్శి కె.అనంతలక్ష్మి,దేవు రామకృష్ణ,వీఆర్వో గనికమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్ తప్పనిసరి

- జూలై 15 నాటికి వాహనాలకు హెచ్ ఎస్ ఆర్ పి ను అమర్చుకోవాలి.
- జిల్లా ఉప రవాణా కమీషనరు మోహన్.



**కాకినాడ పెన్ పవర్ జూలై 7:**సెంట్రల్ మోటార్ వెహికిల్ రూల్స్, 1989 లోని రూల్ 50 మోటార్ వాహనాలపై రిజిస్ట్రేషన్ మార్క్ ప్రదర్శించే విదంగా అన్ని మోటారు వాహనాల ముందు, వెనుక భాగాలలో ' హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు(హెచ్.ఎస్.ఆర్.టి) రూపంలో స్పష్టంగా ఉండాలని కాకినాడ జిల్లా ఉప రవాణా కమీషనర్ ఏ.మోహన్ తెలిపారు.అవసరమైన చోట, వాహనం విండ్ షీల్డ్ పై మూడో రిజిస్ట్రేషన్ మార్క్ అయిన క్రోమియం ఆధారిత హెలోగ్రామ్ స్టిక్కర్ కూడా ఉండాలన్నారు.

గతంలో 2015 జనవరి ఒకటి నుంచి 2019 మార్చి 31 వరకు ఏపీఎస్ఆర్టీసీ ద్వారా ఆమోదించిన లింక్ ఆటోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి హెచ్‌ఎస్ఆర్పి ప్లేట్ తయార హెచ్‌ఎస్ఆర్పి ను వాహనాలపై అమర్చాలని ప్రభుత్వం తెలియజేసిందని తెలిపారు.రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం జి ఎస్ ఆర్ 1162 ( ఈ ), తేది 2018 డిసెంబర్ 4 నుంచ హెచ్‌ఎస్ఆర్పి ప్లేటును వాహన తయారీదారులు 2019 ఏప్రిల్ 1 తేదీన లేదా తర్వాత తయారు చేసిన వాహనాలతో పాటుగా డీలర్లకు సరఫరా చేయాలని,డీలర్లు అటువంటి ప్లేట్లపై రిజిస్ట్రేషన్ మార్క్ వేసి వాహనాలపై అమర్చాలని తెలియజేసినట్టు తెలిపారు. హెచ్‌ఎస్ఆర్పి రుసుము చెల్లించినప్పటికి కొంతమంది వాహన యజమానులు ఈ హెచ్‌ఎస్ఆర్పి ని వాహనానికి అమర్చడం లేదని డీలర్లు ఆయన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. వాహన యజమానులు వారి వాహనం కొన్న డీలర్ ను సంప్రదించి ఈనెల 15 లోపు వాహనానికి హెచ్‌ఎస్ఆర్పి అమర్చుకోవాలని ఆయన కోరారు.లేని యెడల పోలీసు శాఖ సమన్వయంతో ఈనెల 16 నుంచి హెచ్‌ఎస్ఆర్పి లేని వాహనములకు తనిఖీలు నిర్వహించి మోటార్ సైకిళ్ళు, లైట్ మోటారు వాహనాలకు రూ.300, హెవీ రవాణా వాహనాలకు రూ: 600 జరిమానా విధించబడుతుందని మోహన్ హెచ్చరించారు.అలాగే ఆర్ సి సెక్షన్ 51 ప్రకారము తగిన చర్యలు తీసుకొనబడతాయన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం - మంత్రి ఫరూక్





**ఘనంగా నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం**

**పెన్ పవర్, నంద్యాల,జులై 07:**నంద్యాల లయన్స్ క్లబ్ 2024- 25 వ సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక బాలాజీ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం. డి. ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

నూతన అధ్యక్షులుగా నిజాముద్దీన్, కార్యదర్శిగా శిరిగిరి రమేష్, కోశాధికారిగా మామిళ్ల నాగరాజు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. వివిధ పదవులకు, వివిధ కార్యక్రమాల సబ్ కమిటీ చైర్మన్ లుగా పలువురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు డాక్టర్. జి .రవి కృష్ణ నూతన కార్య వర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా లయన్స్ క్లబ్ లో చేరిన సభ్యులతో లయన్స్ సీనియర్ నాయకుడు శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు సేవా తత్పరతతో, అంకితభావంతో, నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఆరోగ్య రక్షణ, విద్యా, స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రధాన ధ్యేయంగా లయన్స్ క్లబ్ పనిచేయాలని పిలుపునిచ్చారు. నంద్యాల లయన్స్ క్లబ్ గత 54 సంవత్సరాలుగా చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ సంవత్సరం కూడా ప్రజలకు నిరంతరం విస్తృత సేవా కార్యక్రమాలు నూతన కార్యవర్గం నిర్వహించాలని కోరారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 206 దేశాలలో, 45 వేల క్లబ్ లలో 14 లక్షల మంది లయన్స్ సభ్యులతో అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సేవా సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. "సర్వేజనా సుఖినోభవంతు" అని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని, "పరోపకారార్థం ఇదం శరీరం" అని ఇతరులకు సేవ చేయడం కోసమే మానవ జన్మ అని చాటిచెప్పిన భారతీయ సంస్కృతి అందించిన సేవా స్ఫూర్తితో నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు 54 సంవత్సరాలుగా చేస్తున్నదని తెలిపారు.

నూతన అధ్యక్షుడు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే రీతిలో వివిధ సేవా కార్యక్రమాలను ఈ సంవత్సరం చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని నంద్యాల లయన్స్ క్లబ్ పేరు ఇనుమడింప చేస్తామన్నారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గం గత సంవత్సరం అధ్యక్ష కార్యదర్శులు గా సేవలు అందించిన సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు, కోశాధికారి మామిళ్ల నాగరాజు లను ప్రత్యేక జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

వైద్యుల దినోత్సవ పురస్కారాల ప్రదానం మంత్రి ఫరూక్ చేతుల మీదుగా నంద్యాల లయన్స్ క్లబ్ వైద్యుల దినోత్సవ పురస్కారాలను డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ కల్పన, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ నెరవాటి అరుణ కుమారి, డాక్టర్ ఆరిఫా బాను లకు అందించి ఘనంగా సత్కరించారు. చార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాఘం సురేష్ ని సత్కరించారు.

మంత్రి ఫరూక్ కు నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు ఆత్మీయ సత్కారం చేశారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, బవిరి శెట్టి శ్రీకాంత్, రవి ప్రకాష్, భవనాసి నాగ మహేష్, కశెట్టి వేణుమాధవ్, మహేశ్వర రెడ్డి, ఎంపీ వి రమణయ్య , గాలి చంద్రశేఖర్ మరియు అధిక సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు కుటుంబాల తో పాటు పాల్గొన్నారు.